కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

4కోట్ల విలువైన గంజాయి పట్టివేత




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 151 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 29 మే 2025


## ఎన్టీఆర్ నుంచి ప్రేరణ పొందా : మోడీ నివాళి



**న్యూఢిల్లీ,28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్టీఆర్ జయంతి సందర్భ ంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు.. దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. సినిమాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటు న్నారని చెప్పారు. సమాజ సేవ, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేస్తోందని వివరించారు.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న
# బిఆర్ఎస్

- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం
- కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు



**హైదరాబాద్,28(పిసిడబ్ల్యూ న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు.

వివరాలు 2లో

## జూన్ 2న రాజీవ్ యువ వికాస కార్యక్రమం

- లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందించాలి
- జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సిఎం భట్టి ఆదేశం



**హైదరాబాద్,28(పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని

వివరాలు 2లో



## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

- సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

**హైదరాబాద్,28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965,

వివరాలు 2లో

## ముప్పై ఏళ్ల పోరాటానికి
# దక్కిన గుర్తింపు

- పద్మశ్రీ ఉద్యమకారులకు దక్కిన గౌరవం
- మందకృష్ణ మాదిగ వెల్లడి



**హైదరాబాద్,28(పిసిడబ్ల్యూ న్యూస్):**వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులం దరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు. 1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింద న్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కా రాల రెండో విడత ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా మందకృష్ణ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు.

వివరాలు 2లో



## పంట నష్టపోయిన
# రైతులకు ఊరట

- పరిహారాన్ని ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆసరాగా నిలిచింది. రైతులకు ఊరట నిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పంట నష్ట పరిహారం నిధు లను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. వడగంట్ల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల్లోని 5,528 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనా నివేదిక ప్రచారం ప్రభుత్వం రూ. 51.52 కోట్లను విడుదల చేసింది. ఈ నిధుల ను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మే నెలకు పంట నష్టపరిహారం నిధులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు.

## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై
# మండిపడ్డ కెటిఆర్

- అది ఎన్‌డిఎ నివేదిక అంటూ విమర్శలు
- కెసిఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఆరోపణలు



**హైదరాబాద్,మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడిగడ్డ బ్యారేజీ పై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శిం చారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోప ణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోష మన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడి గడ్డ బ్యారేజీపై ఎన్డీఎఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు

వివరాలు 2లో



## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా
# చంద్రబాబు

- మహానాడులో ఏకగ్రీవంగా ఎన్నిక
- ఇప్పటికే 30 ఏళ్లుగా అదే పదవిలో చంద్రబాబు
- మరో రెండేళ్ల పాటు ఆయనే అధ్యక్షుడు

**కడప,28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు మరో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఇప్పటికే ఆయన ఆ పదవిలో 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. 1995 లో తొలిసారి పార్టీ పగ్గాలు చేపట్టిన ఆయన అప్పటి నుంచి కొనసాగుతునే ఉన్నారు. టీడీపీ అధ్యక్ష ఎన్నిక ప్రతి రెండేళ్లకొకసారి జరుగుతుంది.

వివరాలు 2లో

# వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

- బిజెపి నేతలకు కిషన్ రెడ్డి క్లాస్



**హైదరాబాద్, 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు- ప్రెస్ మీట్లు- పెట్టి

వివరాలు 2లో

## 12 లక్షలు లంచం డిమాండ్

**- ఆర్ఐ కృష్ణను అరెస్ట్ చేసిన ఎసిబి**

**రంగారెడ్డి,మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** లంచం తీసుకుంటున్న అధికారులు ఎంత మందిని అరెస్ట్ చేసినా.. అవినీతి చేసే వాళ్లలో మాత్రం ఏమాత్రం మార్పు రావడం లేదు. చిన్న పని పెద్ద పని అనే తేడా లేకుండా లంచం డిమాండ్ చేసే అధికారులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. తాజాగా అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో లంచగొండి అధికారి చిక్కాడు. పట్టాదార్ పాస్ పుస్తకంలో 7 గుంటల స్థలం నమోదుకు లంచం డిమాండ్ చేసిన ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణని అధికారులు అరెస్ట్ చేశారు. రూ.12లక్షలు ఇస్తే భూమిని పాస్‌బుక్‌లో నమోదు చేస్తానని బాధితుడిని కృష్ణ బెదిరించాడు. ఆర్ఐతో మాట్లాడిన కాల్ రికార్డులను బాధితులు ఎసిబి అధికారులకు ఇచ్చారు. దీంతో ఆర్ఐ కృష్ణను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు.

## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

(మొదటి పేజీ తరువాయి)

జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

## ముప్పై ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారుల ందరికి దక్కిన గౌరవం. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింది. 1994లో ఉద్యమం మొదలైంది, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యమ లక్ష్యం నెరవేరింది, కేంద్రం గుర్తింపు కూడా ఇచ్చింది. పద్మశ్రీ అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. ఇంకా పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటుంది. చట్టసభల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయి. రాజకీయాల్లోకి వచ్చినా కండువా మారదు. రాజకీయ చైతన్యం కోసం కూడా సిద్ధం అవుతాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు అన్యాయం జరిగింది. ఏపీలో చంద్రబాబు నాయుడు మాదిగలకు ప్రాతినిధ్యం పెంచారు' అని మందకృష్ణ మాదిగ అన్నారు.


## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

2014 రాష్ట్ర విభజన వరకు పార్టీ అధ్యక్షునిగా ఆయన ఉన్నారు. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.కాగా నేడు మహానాడులో పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకొనేందుకు నోటిఫికేషన్ విడుదల అయింది. మొదట అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగిన తర్వాత మిగిలిన కార్యవర్గం ఏర్పాటు అవుతుంది. అయితే టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అధ్యక్షపదవి ఏకగ్రీవం అవుతూనే ఉంది.ఇక పార్టీ అధ్యక్షపదవికి చంద్రబాబు ఒక్కరే నామినేషన్ వేశారు.. దీంతో ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు..

## 4కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**భద్రాద్రి, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా.. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉంది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. వీటి రవాణా మాత్రం ఆగడంలేదు. ఈజీ మనీకి అలవాటు పడ్డ వారు గంజాయిని రవాణా చేస్తున్నారు. తాభాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. పక్కా సమాచారంతో బుధవారం జూలూరుపాడు మండలంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి 8.30 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. అనంతరం తొమ్మిది మంది సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన గంజాయి ధర మార్కెట్ లో రూ.4 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి ముఠాపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్–1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్–1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్–1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు–.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు–న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

## జూన్ 2న రాజీవ్ యువ వికాస కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్థికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తోడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి తో పాటు– రాష్ట్ర జి.డి.పి. లో వారిని భాగస్వామ్యం చేసే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలని సి.ఎస్ సూచించారు. అదేవిధంగా వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత జిల్లాలలో కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తలపై దృష్టి సారించాలని సి.ఎస్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ ఇ.శ్రీధర్, బీసీ సంక్షేమ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా తదితరులు పాల్గొన్నారు.


## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ–వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగ డుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలు ఉడటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు–కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలా కోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్–బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ– అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు– కాంగ్రెస్–బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

## కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

**● కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు**



**గజ్వేల్,మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు– సమాచారం.విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు–, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు–, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

## వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు– పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు– అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హూందాగా ప్రవర్తించాలని సూచించారు.బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు– ప్రెస్‌మీట్‌లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ

**● దండుగులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్,మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటు–ంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు. రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. ఈ క్రమంలో జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు– రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు– గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

## బాసర ఆర్జీయూకెటిలో నోటిఫికేషన్ విడుదల

**బాసర,మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్జీయూకేటీ– బాసర, మహబూబ్ నగర్ సెంటర్ లలో ఆరు సంవత్సరాల సమీకృత విద్యా విధానంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించుటకు అడ్మిషన్ నోటిఫికేషన్ ను వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విడుదల చేశారు. గ్రామీణ పేద విద్యార్థులకు 2008వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ విశ్వవిద్యాలయం సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పాటయిందని, తదనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నామని తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేద విద్యార్థులు పొందుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. నోటిఫికేషన్ వివరాలు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ. ఆర్ జి యు కే టి. ఏసి. ఇన్ వెబ్ సైట్ ను సందర్శించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓయస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, కో కన్వీనర్ డాక్టర్ దేవరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ విటల్, మంతపురి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ విద్యారంగంలో మరో మణిహారం

**• రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జీఓ విడుదల చేసిన ప్రభుత్వం • ఏతుల ప్రభుత్వానికి చేతల ప్రభుత్వానికి తేడా సుస్పష్టం • విద్యావేత్తలను,విద్యార్థి సంఘాల నేతలను సంఘటితంతో మెప్పించిన • కోడిగుడ్డు మీద ఈకలు పీకేసే రాజకీయం మానుకోండి! • మీ పదేళ్ల అభివృద్ధి గురించి మా 15 నెలల అభివృద్ధి పై చర్చకు సిద్ధమా • సీఎం,డిప్యూటీ సీఎం రేవంత్, భట్టి చిత్ర పటాలకు క్షీరాభిషేకం**





**హనుమకొండ, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమ విద్యా సిగలో మరో మైలురాయి దాటిందని,ఈ మహత్తర ఘట్టానికి రూ. 200 కోట్లతో జీఓ జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి జిల్లా, నియోజకవర్గ ప్రజల పక్షాన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధాన విద్యావ్యవస్థ పటిష్టంగా ఉన్న నగరంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం విద్యా హబ్ గా మారనున్నదని తెలిపారు.ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు విద్య అందించేందుకు రూ.4000 కోట్లతో నిన్న 20 కొత్త ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తంచేశారు. హనుమకొండ చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయం అని పేర్కొన్నారు.గతంలో జరగని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్నాయని మెడికల్ హబ్ గా,ఎడ్యుకేషన్ హబ్ గా మరియు ఆధ్యాత్మిక నగరం గా అభివృద్ధి చెందుతున్నదని చరిత్రలో ఎన్నడూ జరగని భద్రకాళి అమ్మవారి మాడవీధులు,చెరువు ప్రక్షాళన పనులు జరుగుతు న్నాయని అన్నారు.నిన్న ఒక్కరోజే పశ్చిమ నియోజవర్గానికి మరో రెండు కీలక అభివృద్ధి జీఓ లను ప్రభుత్వం మంజూరు చేసిందని రానున్న రోజుల్లో మీడియా ముందుకు తీసుకువస్తానని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో భాగంగా నగరంలో అభివృద్ధి కార్యక్ర మాలను చేపడుతున్న తరుణంలో కొన్ని చోట్ల ప్రజలకు కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారికి న్యాయం చేయాలని వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే. తెలిపారు.కొడిగుడ్డుమీదా ఈకలు పీకే పనిలో ప్రతిపక్ష నాయకులు ఉన్నారని చిన్న అంశాలను అభివృద్ధి ఆటంకులుగా ఉంటున్నారని మండిపడ్డారు. గతంలో మీ హయాంలో రహదారి చిరు వ్యాపారుల కోసం షట్టర్ ఏర్పాటు చేసి కేవలం మీ బినామీలకు ఇచ్చుకున్నది వాస్తవం కదా అని ప్రశ్నించారు? రోడ్డు వెడల్పు కార్యక్రమంలో నష్టపోతున్న చిరు వ్యాపారాలకు వేజ్ అండ్ నాన్వెజ్ కాంప్లెక్స్ లో అవకాశాలు కల్పిస్తానని మీడియా ముఖంగా భరోసా కల్పించారు.మీ రాజకీయ జీవితంలో ప్రజలు 10 ఏళ్ళు పట్టం కడితే కనీస అభివృద్ధి చేయని మీరు నేడు ప్రజలకు మాకు అందలం ఎక్కిస్తే మేం చేస్తున్న అభివృద్ధికి ప్రశంసలు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ విమర్శలు,ఖండించడం లాంటివి చేయొద్దని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏ జిల్లాకు రాలేని నిధులను ఇక్కడకు తెచ్చుకుంటూ ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటున్నామని 15 నెలల్లో జరిగిన ప్రతి కార్యక్రమంపై క్యాలెండర్ విడుదల చేస్తానని మీకు చిత్తశుద్ధి ఉంటే చర్చికి సిద్ధమా అని సవాల్ విసిరారు. నా స్థాయి కాదు అని గతంలో ప్రగల్భాలు పలికిన నేతలారా ఇప్పుడు నేను ఎమ్మెల్యే గా ప్రజల సహకారంతో గెలిచి మీ పాలనలో కంటే ఎక్కువ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అనంతరం స్థానిక నేతలతో కలిస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు.జిల్లా మహిళా అధ్యక్షులు శ్రీమతి బంక సరళ యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ,బ్లాక్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి,సంపత్ యాదవ్,అంబేద్కర్ రాజు మరియు కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు, అధ్యక్షులు,అభిమానులు పాల్గొన్నారు.

# సంఘ సేవల్లో యువత ముందుకు రావాలి

**• ఘనంగా నేతాజీ పురుషుల పొదుపు సంఘం సిల్వర్ జూబ్లీ మహోత్సవం**





**నర్సంపేట, మే 28, (పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పనిచేస్తుందని ఈ క్రమంలో సంఘాలు మరింత అభివృద్ధి చెందాలంటే యువత సంఘానికి సేవలు అందించడానికి ముందుకు రావాలని దుగ్గొండి పురుషుల పొదుపు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నీల రవీందర్,ప్రస్తుత అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు.నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామంలో గల నేతాజీ పురుషుల పొదుపు సంఘం 25 వ వార్షికోత్సవం సిల్వర్ జూబ్లీ మహోత్సవం కార్యక్రమం సంఘం అధ్యక్షుడు పెండ్యాల మల్లేశం అధ్యక్షతన సంఘం కార్యాలయం వద్ద జరిగింది.ముందుగా సంఘ 2024-25 వార్షిక ఆదాయ వ్యయాల నివేదికలను సంఘం అధ్యక్షుడు మల్లేశం,గణకుడు ధూపటి వెంకటేశ్వర్లు ప్రవేశ పెట్టారు.1996లో వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖ్య అతిథిగా వల్లుబెల్లి రంగారెడ్డి స్థాపించగా అనేక ఒడుదొలుగులతో నేడు ఉత్తమ సంఘంగా రజతోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషకరం అని సంఘం సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ముఖ్య అతిదులుగా హాజరైన నీల రవీందర్ మాట్లాడుతూ గ్రామాల్లో స్వకృషి ఉద్యమ పొదుపు సంఘాలు అంటే ఒక బంగారుబాతులాంటివని కాపాడుకోవాల్సిన బాధ్యత సభ్యులే అని పేర్కొన్నారు.సభ్యులు సంఘాలను పునాదులుగా ఉంటే తల్లిదండ్రుల పాత్ర పాలకవర్గ సభ్యులు పోషించాల్సి ఉంటున్నదన్నారు.సహకార వికాస సంస్థ ఎలాంటి లాబార్జిత పొందకుండా సేవలు అందిస్తున్నదని సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు వల్లుబెల్లి రంగారెడ్డి,సంఘ ఉపాధ్యక్షులు గంగిడి రాజిరెడ్డి పాలకవర్గ సభ్యులు చిట్టోజు రాము, పంజాల భాస్కర్, వల్లుబెల్లి మోహన్ రెడ్డి, మిట్టగడపల సాంబయ్య,అన్నం లింగారెడ్డి,ఓదెల రవి,మెరుగు రాజు, ఒద్దుల బుచ్చిరెడ్డి, వంగపెల్లి కమలాకర్ రెడ్డి, మిట్టగడపల బాబు,మాజీ అధ్యక్షులు నరహరి కట్టారెడ్డి, సాంబరాతి శ్రీనివాస్, చిట్టొజు రమణ చారి,పెండ్యాల మల్లేశం,సాంబరాతి రమేష్, చిట్టోజు రాము,గంగిడి రాజిరెడ్డి, వ్యవస్థాపక పాలకవర్గం లింగాల నరసయ్య, దొడ్డు జయపాల్ రెడ్డి,మాజీ వ్యవస్థాపక పాలకవర్గం సభ్యులు,సమితి పరిది సంఘాల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్,ప్రభాకర్,రాయరాకుల రమేష్,బాబు,సమితి గణకుడు రమణాచారి,సభ్యులు పాల్గొన్నారు.**నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎన్నిక..** నేతాజీ పురుషుల పొదుపు సంఘం 2025-26 సంవత్సరానికి గాను అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికల కోసం ఎన్నికల అధికారి కందుల శ్రీనివాస్ గౌడ్ చేపట్టగా అధ్యక్షులుగా అన్నం లింగారెడ్డి,ఉపాధ్యక్షులుగా మేర్గు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్,సంఘం అధ్యక్షుడు మల్లేశం,ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి పాలకవర్గం పాల్గొన్నారు.

# ధాన్యం రాశులపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**• ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హనుమకొండ, మే 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం రాశులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులను సూచించారు. బుధవారం రఘునాథ్ పల్లి మండలం, కుర్చపల్లి గ్రామంలోని ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రం వద్ద నెలకొన్న ట్రాన్స్ పోర్ట్ వంటి పలు సమస్యలపై ఆరా తీశారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సకాలంలో ధ్యానం కొనుగోలును పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో *MRO, MPDO*, జిల్లా గ్రంథాలయ చైర్మన్ , ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# 4 గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి పాలాభిషేకం

**గంగాధర, మే28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లు పథకం లో భాగం గా ఈరోజు బోయిన్ పల్లి మండలం లో లబ్ధిదారులకు మేడిపల్లి సత్యం అన్న గారు మంజూరు పత్రాలు జారీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక ఇల్లు కూడా రాలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే మాకు ఇల్లు రావడం సంతోషకరంగా ఉంది... ఎందుకనగా ఎన్నో ఏండ్ల కల కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మా కల నెరవేర బోతోంది అని సంతోషం వ్యక్తం చేశారు అలాగే మేడిపల్లి సత్యమన్న గొప్ప గుణం ఏమిటి అనగా రాజకీయాలు పార్టీలు పక్కన పెట్టి అసలు సిసలైన నిరుపేదలకు ఎవరైనా సరే ఇవ్వాలని అధికారులకు కచ్చితంగా చెప్పడం ఎక్కడ కూడా అవినీతి జరగవద్దని ముందే చెప్పి అసలు లబ్ధిదారులకు వచ్చేలా చూడండి అని ముందే అధికారులకు చెప్పడం . సంతోషకరం. అని ఈ సందర్భంగా వారాల నర్సింగం గారిలిఆధ్వర్యం కొత్తపేట గ్రామం లో మల్లాపూర్ రేగులపల్లి, కొత్తపేట ,మనువాడ గ్రామాల లబ్ధిదారులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల అభిషేకం చేశారు.







# ఎన్టీఆర్ 102వ జయంతి వేడుక

**ఖానాపూరం మే 28, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలం లోని మండలంలో అశోక్ నగర్ తో పాటు మండలం వ్యాప్తంగా విశ్వ విఖ్యాత నటసార్వభౌమ యుగపురుషుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 జయంతి సందర్భంగా అశోక్ నగర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కోదాటి దేవేందర్ రావు గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు వేంశెట్టి రత్నసాగర్ కార్యదర్శి నూకల వెంకటేశ్వర్లు కొట్టెం నరసయ్య కోల వెంకటేశ్వర్లు వడ్లకొండ వెంకటేశ్వర్లు నాయిని కుమార్ గుండ్ల లక్ష్మయ్య భూక్యరాజు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు ఎల్లబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలను మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ, మే 28(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు మిషన్ భగీరథ పైపులేన్ లీకేజై నీరు వృధా పోతుందని స్థానికులు డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి సమాచారం అందజేయగానే..,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని గంటల వ్యవధి లోనే పైప్ లైన్ మరమ్మతులు చేయించి నీరు వృధా కాకుండా చేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ విషయం స్థానికులు సమాచారం తెలియజేయగానే.., వెంటనే స్పందించి మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే నాగరాజుకి దేవన్నపేట కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.



## పిడుగు పాటు తో రెండు ఎద్దులు మృతి దేశట్టి వీర మల్లయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అదజేసిన తుడి లచ్చన్న

**గంగాధర, మే 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామంలో రైతు దేశట్టి వీరమల్లయ్య గారికి చెందిన రెండు ఏడ్లు పిడుగుపాటు తో చనిపోవడం జరిగింది.ఈవిషయం తెలిసిన వెంటనే గ్రామానికి వెళ్లి వారి కుటుంబం ను పరామర్శించి.వారికి 10000 ఆర్థిక సహాయం అందజేసిన తుడి లచ్చన్న. పాల్గొన్నావారు,మాజీ సర్పంచ్ జోగీ సాగర్, ఠాగూర్ మరియు టీ ఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ మెట్టుని కలిసిన నూతన పాస్టర్స్ అసోసియేషన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** 113వ డివిజన్ పటాన్ చెరువు నూతన ఇమ్మాన్యుయేల్ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇమ్మాన్యుయేల్ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, జనరల్ సెక్రెటరీ మన్నె దానియేలు,ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్న పాల్, కోశాధికారి మోసెస్,జాయింట్ కోశాధికారి ప్రభాకర్, సలహాదారులు రంజిత్ కుమార్,ప్రమోద్ కుమార్, ప్రభాకర్, పాస్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎక్స్ రోడ్‌లో తొర్రూరు వైపు కంట్రోలర్‌ను ఏర్పాటు చేసిన డిఎం పద్మావతి

**- ప్రయాణికులు ఇబ్బందులు పడకూడదని...**



**తొర్రూరు ప్రతినిధి, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** టీజీఎస్ ఆర్‌టిసిలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు అందరూ ఇబ్బందులకు గురి కాకూడదనే ఉద్దేశంతో హైదరాబాదు ఉప్పల్ ఎక్స్ రోడ్డులో మోత్కూరు, తోరూర్ వచ్చే ప్రయాణికుల సౌకర్యం, సమాచారం కొరకు కంట్రోలర్ ను ఏర్పాటు చేయడమే కాకుండా బస్సుల రాకపోకల సమాచారం కొరకు రాసుకునేందుకు వీలుగా ఒక రూమును ఏర్పాటు చేశారు తొరూర్ టి జి ఎస్ ఆర్ టి సి బస్ డిపో మేనేజర్ పద్మావతి. తొర్రూరు, ఉప్పల్ ఎక్స్ రోడ్డు, జగద్గిరిగుట్ట ప్రయాణికుల కొరకు ప్రతిరోజు 72 ఆర్టిసి బస్సు తిరుగుతున్నాయి. గతంలో ఈ బస్సులు ఎక్కడ ఆగుతాయి, అసలు వస్తాయా రావా అనే సమాచారం తెలియకుండా ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా లేకపోలేదు. కంట్రోలర్ ఏర్పాటుతో ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుందని ఇలా ఏర్పాటు చేసినందుకు ప్రయాణికులు డిఎం పద్మావతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉప్పల్ ఎక్స్ రోడ్డులో నుండి మోత్కూరు, తోరూర్ వైపు వచ్చే ప్రయాణికులు బస్సుల కొరకు విచారణ కేంద్రంలో ఈ సెల్ నెంబర్ ఏర్పాటు చేశారు. సెల్ నెంబర్ 7382854873, లేదా9989220056 ఈ నెంబర్లతో బస్సుల సమాచారం తెలుసుకోవచ్చు అన్నారు. ఉప్పల్ ఎక్స్ రోడ్డు నుండి తొర్రూరు వైపు రాజధాని ఏసీ బస్సులు బయలుదేరే సమయాలుఉదయం 6:30,9.20, పగలు 2. 40(14.40). సాయంత్రం 4:50(16.50).




## మంద కృష్ణ మాదిగకు కేయూ గౌరవ డాక్టరేట్ ప్రకటించాలి..

- ఏభిఏస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



**హనుమకొండ, మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంద కృష్ణమాదిగ పద్మశ్రీ అవార్డు స్వీకరించిన సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ గౌరవ డాక్టరెట్ ప్రకటించాలనీ ఏభిఎస్ఎఫ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ డిమాండ్ చేశారు బుధవారం రోజున కేయూ గ్రంధాలయం దగ్గర ఏభిఎస్ఎఫ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిన అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ వరంగల్ నగరం పేదకుటుంబంలో జన్మించిన మంద కృష్ణమాదిగ 30ఏళ్ల సుదీర్ఘ ప్రజా ఉద్యమంతో ఎస్సి వర్గీకరణను సాధించారాని మంద నరేష్ అన్నారు అదేవిదంగా రాష్ట్రములో బహుజనజాతికి అండగా బహుజన జాతుల పక్షాన వారి సమస్యలపరిస్కారం కోసం పోరాడిన మాన్యశ్రీ మంద కృష్ణమాదిగకు కేయూ గౌరవ డాక్టరెట్ ప్రటించి సత్కరించాలని కోరారు పద్మశ్రీ అవార్డు పొందిన కృష్ణ మాదిగను ఘనంగా విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో సత్కారిస్తామని మంద నరేష్ అన్నారు ఈ సమావేశంలో ఏభిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ పురేళ్ళ భద్రన్న కిరణ్ సాయి వెంకటేష్ శ్రీనివాస్ చంటి చరణ్ నరేందర్ విజయ్ పీటర్ మధు బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మొన్న రాత్రి వర్షానికి పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని జలమయమైన కాలనీలు

- రోడ్లపై ప్రవహిస్తూ ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాన్సూన్ ఎమర్జెన్సీ, HMWS&SB సిబ్బందిని ఆదేశించి వర్షపు నీటిని తొలగింపజేసిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.భారీ వర్షాల దృశ్యా ఎటువంటిసమస్య ఉన్న వెంటనే తమకు తెలియజేయాలని ప్రజలను కోరిన కార్పొరేటర్.నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వర్షపు నీరు ఇళ్లలోకి ప్రవేశించి,రోడ్లపై నిలిచి,డ్రైనేజీలు జామ్ అవ్వడం వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడం జరిగింది.కాగా ఈ రోజు ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ డివిజన్ పరిధిలోని శాంతినగర్,వెంకటేశ్వర కాలనీ, లక్కదొడ్డి కాలనీలలో పర్యటించి సమస్యను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ HMWS&SB, మాన్సూన్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిబ్బందిని ఆదేశించడంతో రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని తొలగింపజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సారి నైరుతి రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల వాతావరణ శాఖ వారు సూచించిన ప్రకారం రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అన్నారు, కాబట్టి HMWS& SB సిబ్బంది, మాన్సూన్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిబ్బంది ఎల్లపుడు సంసిద్ధతతో ఉండాలని అన్నారు.కాలనీలలో ఎటువంటి సమస్య ఉన్నా, ఎటువంటి ఇబ్బంది తలెత్తినా వెంటనే తనకు తెలియపరచాలని, ప్రజల సేవల నిమిత్తం ఎల్లపుడు తాను అందుబాటులోనే ఉంటానని కార్పొరేటర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, GHMC మేనేజర్ అరుణ్,శానిటేషన్ సూపర్వైజర్ పవన్, HMWS&SB సిబ్బంది, మాన్సూన్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిబ్బంది,స్థానిక కాలనీల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవక్త గౌరవం ముస్లింలకు ప్రాణంకంటే విలువైంది..


- మహమ్మద్ ప్రవక్తను కించపరిచిన చిలుక ప్రవీణ్ పై పిడి యాక్ట్ పెట్టాలి..
- ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ డిమాండ్...

**కరీంనగర్ టౌన్, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మహనీయ మహమ్మద్ ప్రవక్త గౌరవం ముస్లిం సమాజానికి ప్రాణం కంటే ప్రియమైనదని, ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ చిలుక ప్రవీణ్ పై, తక్షణమే అరెస్టు చేయాలని, పిడి యాక్ట్ పెట్టాలని మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. చిలుక ప్రవీణ్ అనే వ్యక్తి కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే పనిగా, మహనీయ ఇస్లాం ప్రియ ప్రవక్త ముహమ్మద్ పై, కనీస అవగాహన లేకుండా, సోషల్ మీడియాలో ఫేమస్ కావడం కోసం తన యూట్యూబ్ వ్యూస్ పెరగడం కోసం, అసత్య ప్రచారానికి దిగి, అసభ్యకరమైన పదజాలాన్ని వినియోగించాడాని, ఇలాంటి చర్యలను ఇస్లామిక్ ధార్మిక పండితులమంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని చెప్పారు. ఇతడు యూన్యూస్ పేరుతో యూట్యూబ్ ఛానెల్‌ను నడుపుతూ, మత విద్వేషాన్ని రెచ్చగొట్టేలా, ముస్లిం సమాజాన్ని అవమానపరిచేలా..ఇస్లాం ప్రియ ప్రవక్త గురించి అశాస్త్రీయంగా, అవమానకరంగా మాట్లాడుతున్నాడని ఇతడికి తగిన గుణపాఠం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి డిజిపి కి, సిపికి విజ్ఞప్తి చేశారు. ఇతని వ్యాఖ్యలు కేవలం ముస్లింలనే కాకుండా, దేశంలోని మత సామరస్యాన్ని పూర్తిగా భంగపరచే ప్రమాదంలో నెట్టేలా ఉన్నాయని, పరారీలో ఉన్న చిలుక ప్రవీణ్ ను తక్షణమే అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో చిలుక ప్రవీణ్ అనే వ్యక్తి తన వ్యాఖ్యలతో కొత్త అలజడిని సృష్టించి మతసామరస్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రయత్నించాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతతత్వ శక్తులకు చోటు లేకుండా నియంత్రించాలని, ఒకసారి కఠిన చర్యలు తీసుకుంటే ఇంకొకరు పరమతాలను అవమానపరిచే వ్యాఖ్యలు చేయరని ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామన్నారు.




## ఫలించిన పాఠశాలల ప్రధాత ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి

- పటాన్చెరుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్
- 200 కోట్ల రూపాయల నిధుల మంజూరు
- త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మినీ ఇండియాగా పేరు పొందిన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందించాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం 200 కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పటాన్చెరులో ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. పాఠశాల ఏర్పాటు కోసం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 993 లో 25 ఎకరాలు కేటాయించాలని ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ఏర్పాటు కోసం 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తూ జీవో విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక వసతులు అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటయ్యే రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుమారుని నామకరోనోత్సవానికి హాజరైన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- కేటీఆర్ మీద అభిమానంతో తన కుమారునికి కేటీఆర్ అని నామకరణం.



**గంగాధర, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలానికి చెందిన గంగిపల్లి రాజశేఖర్ అనే బిఆర్ఎస్ కార్యకర్త NRI మండల అధ్యక్షుడు, తన కుమారునికి బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గారి మీద అభిమానంతో తన కుమారునికి కేటీఆర్ అని నామకరణం చేసారు.ఈ కార్యక్రమానికి చొప్పదండి మాజీ సుంకె రవిశంకర్ హాజరై గంగిపల్లి కవిత-రాజశేఖర్ గార్ల కుమారునికి పుత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపి,కేటీఆర్ అని పేరు పెట్టడం వలన హర్షం వ్యక్తం చేసారు.అయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఆజ్జూ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కన్నం సాగర్, ప్రభాకర్ లు ఉన్నారు.

## హుజురాబాద్ సిద్ధార్థ నగర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖులకు ఘన సన్మానం

**హుజురాబాద్, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టణంలోని సిద్ధార్థ నగర్ కాలనీలో సిద్ధార్థ నగర్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పలువురు ప్రముఖులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగిణి దాసరి సరళ, హెడ్ కానిస్టేబుల్ స్థాయి నుండి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన పోలీస్ శాఖకు చెందిన బండ సంపత్ రెడ్డి, పూర్వ కౌన్సిలర్ స్వరూప ముత్యంరావు, మరియు జూనియర్ సివిల్ జడ్జి మానస ఈ సన్మానం అందుకున్నారు.**ముఖ్య అతిథుల ప్రశంసలు** సిద్ధార్థ నగర్ కాలనీ అధ్యక్షుడు సాగి వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన స్థానిక మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలకు శాలువాలు కప్పి, బొకేలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకే వేదికపై నాలుగు వేర్వేరు ప్రధాన శాఖలకు చెందిన వ్యక్తులను సన్మానించి, వారు ప్రజలకు అందించిన ఉత్తమ సేవలను ప్రశంసించడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ప్రజలకు ఉత్తమ సేవలు అందించినప్పుడే ప్రజలు ఇలాంటి సన్మానాలు, సత్కారాలతో వారిని గౌరవిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. సొసైటీ నిర్వాహకులను అభినందించారు.**సొసైటీ లక్ష్యాలు, సేవలు** కాలనీ అధ్యక్షు లు వీరభద్రరావు మాట్లాడు తూ, తమ కాలనీ పేరుతో ఒక సొసైటీని ఏర్పాటు చేసుకుని సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అత్యుత్తమ సేవలందిస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యక్తులకు ప్రోత్సాహకాలు అందిస్తూ, వారిని ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు. **కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు** సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట రాజేంద్రప్రసాద్, బీజేపీ నాయకులు ముత్యంరావు, పీవీ సేవాసమితి అధ్యక్షుడు టి. వెంకట రెడ్డి, కార్యదర్శి బి. మనోజ్, పీడీ రాజిరెడ్డి, జి. రవీందర్, ఎన్. తిరుపతిరెడ్డి, మాడరాజిరెడ్డి, యు. రాజమౌళి, సీడ్స్ సంపత్ రావ్, మంచికట్ల శ్రీనివాస్, బిల్డర్ శ్రీనివాసరావు, జి. రవీందర్, పద్మశాలి నాయకులు , తదితర కాలనీ మహిళలు పాల్గొన్నారు.



# 33/11 కె.వి సబ్ స్టేషన్ నిర్మాణ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

● వంద రోజుల్లో సబ్ స్టేషన్ నిర్మాణం ● సబ్ స్టేషన్‌ల ద్వారా మండల గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరనున్నాయి

● కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ● కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమం, అభివృద్ధి





**హనుమకొండ, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** రఘునాథ్ పల్లి మండలం కుర్చపల్లి గ్రామంలో 33/11 కె.వి సబ్ స్టేషన్ నిర్మాణ భూమి పూజ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం రఘునాథ్ పల్లి మండలం కుర్చపల్లి గ్రామంలో 33/11 కె.వి సబ్ స్టేషన్ నిర్మాణ భూమి పూజ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతన్న ఇంట్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపుతుందన్నారు. ఒకే ఆర్థిక సంవత్సరంలో 20 లక్షల రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని వెల్లడించారు. నియోజక వర్గంలో ఏర్పాటు చేస్తున్న నూతన సబ్ స్టేషన్ ల ద్వారా మండల గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరనున్నాయని అన్నారు. గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్లకు అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే పేద ప్రజలకు, రైతులకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందని తెలియజేశారు. కుర్చపల్లిలో అర్హులైన లబ్ధిదారులకు మరో 20 ఇందిరమ్మ ఇండ్ల అందజేస్తామన్నారు. రూ.60 లక్షల రూపాయలతో కుర్చపల్లిలోని రోడ్లు డ్రైనేజీ లను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం రేవంత్ రెడ్డి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని సన్న బియ్యంన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారని వివరించారు. ఎంపీ నిధులనుండి ఐదు లక్షల రూపాయలతో మహిళ కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంజూరు ఇస్తానన్నారు. మల్లన్న సాగర్ నుండి కుర్చపల్లికి వచ్చే కాల్వపనులు ముమ్మరంగా సాగుతున్నాయని, వాన కాలంలోగా కుర్చపల్లిలోని చెరువులు, కుంటలు నింపి ప్రతి పంటకు సాగునీరు అందజేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, ఎమ్మార్వో, ఎంపీడీవో, విద్యుత్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గూడెం సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అదనపు తరగతి గదుల ఏర్పాట్లు

● 60 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపిన మేడ్వాన్

● ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 60 లక్షల రూపాయల నిధులతో నాలుగు అదనపు తరగతి గదులు నిర్మించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ముత్తంగి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో గల గదులు శిథిలావస్థకు చేరుకోవడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు గతంలో తమ దృష్టికి తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. అమెరికాకు చెందిన మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు 60 లక్షల రూపాయలతో తరగతి గదులు నిర్మించేందుకు ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. రాబోయే కొద్దిరోజుల్లోనే పనులు ప్రారంభించి, తరగతి గదులను అందుబాటులోకి తీసుకొని వస్తామని చెప్పారు. గదుల నిర్మాణానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నరసింహారావు, మేరాజ్ ఖాన్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ 44వ డివిజన్లో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో డ్రైన్ క్లీన్ కార్యక్రమం...

**- మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ (మార్షల్)**







**కరీంనగర్ టౌన్,మే28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని 44వ డివిజన్ లో ఎప్పటిలాగే ఈ సంవత్సరము కూడా ముందస్తు వర్షాకాలమును దృష్టిలో పెట్టుకొని డివిజన్ మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ (మార్షల్)అన్ని పెద్ద డ్రైన్ లలో సిల్ట్, చెత్తను మున్సిపాలిటీ సిబ్బందిద్వారా తొలగించడం జరిగినది. మా ప్రతినిధి వారితో డివిజన్ లో జరిగే అభివృద్ధి పనుల గురించి అడిగితే వారు మాట్లాడుతూ: డివిజన్ ప్రజలు నన్ను నమ్ముకొని గెలిపించారు కాబట్టి నేను వారి మధ్యలోనే ఉంటూ కష్టసుఖాలను పంచుకుంటూ ప్రతిసారి డివిజన్ అభివృద్ధి కోసం పని చేయడంలో నాకు తృప్తి కలుగుతుంది అని వారు చెప్పారు. డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు అవార్డుల ప్రధానం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు





**హనుమకొండ, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ బంజారాహిల్స్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఐఐటీ, ఎన్ఐటి, నీట్, ఎస్ఎస్సి, ఐపీఈ, స్పోర్ట్స్ లో ఉత్తమ మార్కుల సాధించిన గురుకుల విద్యార్థులకు అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ శ్రీమతి కడియం కావ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మరియు సహచర ఎమ్మెల్యేలతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఉత్తమ మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులకు లాప్టాప్స్, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు అధికారులు విద్యార్థి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# చీకటి జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒక్కటే

● అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం

● కష్టపడి చదవని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలి

● టాలెంట్ ఎవరి సొత్తు కాదు కష్ట పడి చదివితే ప్రతి ఒక్కరు విజయం సాధించవచ్చు









**హనుమకొండ, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** చీకట్లు కమ్ముకున్న పేద బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒకటే అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం హైదరాబాద్ బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో ఏర్పాటుచేసిన గురుకుల అవార్డుల ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. హైదరాబాద్ సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం అన్నారు. అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ టూ సొసైటీ ని ప్రతి ఒక్క విద్యార్థి పాటించాలన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరు తిరిగి సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేయాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోని విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా విద్యార్థులు నిలవాలని అన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. టాలెంట్ ఎవరి సొత్తు కాదని కష్ట పడి చదివితే ప్రతి ఒక్కరికి విజయం సాధ్యమవుతుంది అన్నారు. మట్టిలో మాణిక్యాల్లా చదువుల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. టార్గెట్ యాక్షన్ ప్లాన్ తోనే గమ్యానికి చేరుకోవాలని అన్నారు. దళిత బహుజన మేధావులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న అతిపెద్ద మహమ్మారి డ్రగ్స్ అన్నారు. ప్రస్తుత కాలంలో మాదకద్రవ్యాలు పాఠశాలల్లోకి ప్రవేశించాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించా లన్నారు. మీ చుట్టూ ఉన్నవారు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారిని అందులో నుంచి బయటపడే విధంగా విద్యార్థులు మీ వంతు సహాయం అందించాలన్నారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకునిఅందుకు కష్టపడిచదవాలని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు.



# మానవత్వం చాటుకున్న మేళ్లచెరువు

**ఖమ్మం, మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఖమ్మం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు తన మానవత్వాన్ని మరోసారి ప్రదర్శించారు. కల్లూరు పట్టణం మధిర రోడ్డుకు చెందిన 62 ఏళ్ల కంచర్ల పుల్లారావు ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, వెరికోస్ వేయిన్స్ శస్త్రచికిత్స చేయించుకొని తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.బుధవారం పుల్లారావు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని తన చాంబర్లో చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావును కలిసి తన పరిస్థితిని వివరించుకున్నాడు. వెంటనే ఆర్థికసాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు. ఈ ఘటనపై పలువురు మేళ్లచెరువు వెంకటేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు. సమాజంలో మానవత్వానికి జీవం పోసే ఈ విధమైన చర్యలు అందరికీ ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడ్డారు.

# ట్రిబుల్ ఐటీ బాసర యూనివర్సిటీలో దరఖాస్తులు ఆహ్వానం

● అర్హత కలిగిన ప్రతీ విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలిం ● TGPA రాష్ట్ర అధికార ప్రతినిధి అంబాల కిరణ్ కుమార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిబుల్ ఐటీ బాసర యూనివర్సిటీ లో 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఇంటర్, బీటెక్ అడ్మిషన్స్ ఈ నెల 28 తారీకు నుండి ప్రారంభం అయ్యాయి.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు అప్లై చేసుకోగలరు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థికి పదవ తరగతిలో ప్రతి సబ్జెక్ట్ కి నాలుగు మార్కులు కలపనున్నారు. ఉదాహరణకు 500 మార్కులు వస్తే పదో తరగతిలో ఆరు సబ్జెక్టు లకు గాను ప్రతీ సబ్జెక్టు కు 4 మార్కుల చొప్పున 24 మార్కులు కలపనున్నారు. ఈ సదవకాశాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఈసారి పదో తరగతిలో విద్యార్థులకు మార్కులు సమానంగా వస్తె కనక ఆ విద్యార్థుల యొక్క మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో ఎక్కువ మార్కులు వస్తాయో వారికి ముందుగా సీటు కేటాయిస్తారు. కావున ప్రతీ పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడే అవకాశం ఉంది కావున సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధిఅంబాలకిరణ్ కుమార్ఒక ప్రకటనలో తెలిపారు.

# గాంధీనగర్‌లో ప్రభుత్వ స్థలంపై ఉత్కంఠ

● పీహెచ్‌సీకి వ్యతిరేకంగా మహిళల ఆందోళన




**హుజురాబాద్,మే28(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణం గాంధీనగర్ 29వ వార్డులో ప్రభుత్వ స్థలం విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎస్.సి. కమ్యూనిటీకి కేటాయించిన, గతంలో బావిని పూడ్చివేసిన ఈ స్థలంలో మహిళా మండలి, కుల సంఘ భవనం నిర్మించుకోవాలని వార్డు మహిళలు కోరుతున్నారు. అయితే, అదే స్థలానికి పీహెచ్‌సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) మంజూరైందని తెలియడంతో పరిస్థితి సంక్లిష్టంగా మారింది.బుధవారం రోజున హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ మరియు తాసిల్దార్ కి 29వ వార్డు మహిళలు, రేణుక, భద్ర, రేణుక, శశిరేఖ, రాధా శైలజ తదితరులు వినతిపత్రాలు సమర్పించారు.**మహిళల అభ్యర్థన:** గాంధీనగర్ 29వ వార్డు మహిళలు తహశీల్దార్‌కు సమర్పించిన వినతిపత్రంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. గతంలోనే ఈ ప్రభుత్వ భూమిలో మహిళా మండలి కుల సంఘ భవనం నిర్మించుకోవడానికి అనుమతి కోరినట్లు వారు పేర్కొన్నారు. ఎస్.సి. కమ్యూనిటీకి కేటాయించిన ఈ స్థలంలో బావిని పూడ్చివేసి, ఇప్పుడు మహిళా మండలి భవన నిర్మాణానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.**పీహెచ్‌సీ మంజూరుతో కొత్త చిక్కులు:** తమ ఆశలపై నీళ్లు చల్లుతూ, అదే స్థలానికి పీహెచ్‌సీ కేంద్రం మంజూరైందని తెలియడంతో మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పీహెచ్‌సీ సెంటర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని మహిళలు తెలిపారు. తమకు దయతలచి, పీహెచ్‌సీ కేంద్రాన్ని వేరే చోటికి మార్చాలని, ప్రస్తుతం జరుగుతున్న పనులను నిలిపివేసి, మహిళా మండలి, కుల సంఘ భవన నిర్మాణానికి సహకరించాలని వారు తహశీల్దార్‌ను మరియు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.29వ వార్డు మహిళలు తమ అభ్యంతరాన్ని తెలియజేస్తూ ఈ విన్నపాన్ని సమర్పించారు. ఈ సమస్యపై అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.





## హుజురాబాద్‌లో ఎక్సైజ్ తనిఖీలు

● వైన్స్ దుకాణంపై కేసు, ఇద్దరు బెల్టు దుకాణదారులు అరెస్ట్

**హుజురాబాద్,మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు , జిల్లా ఎక్సైజ్ అధికారి పర్యవేక్షణలో బుధవారం హుజురాబాద్ మండలంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్లు, మరియు సిబ్బంది కలిసి 9 మద్యం దుకాణాలను పరిశీలించారు.ఈ తనిఖీలలో భాగంగా, హుజురాబాద్‌లోని నాగేంద్ర వైన్స్ (G.NO KRNO 68) దుకాణంలో రోజువారీ అకౌంట్ రిజిస్టర్ సరిగా నిర్వహించనం దుకు గాను ఆ షాపుపై టెక్నిక ల్ కేసు నమోదు చేశారు.అనంతరం, హుజురాబాద్ మండలంలోని అక్రమ మద్యం అమ్మకాలపై దృష్టి సారించి, బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించారు. బోర్నపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న కేశినేని శ్రీనివాస్ను పట్టుకొని కేసు నమోదు చేశారు. అలాగే, కనుకులగిద్ద గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అనూరి ఇజ్జగిరిని కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.అక్రమంగా మద్యం అమ్మకాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, హుజురాబాద్ తాళ్లపెల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ స్టేషన్ హుజురాబాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొమురవెల్లి హరి ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక

- పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**హుజురాబాద్,మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆర్య వైశ్య ముద్దు బిడ్డ, ప్రముఖ సంఘ సేవకులు కొమురవెల్లి హరి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం జరిగింది.పట్టణ ఆర్య వైశ్య సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, సంఘ నాయకులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన హరి ప్రసాద్‌ను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సన్మానంలో సుద్దాల హరి శంకర్, గర్రెపల్లి శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, నూక శ్రీనివాస్, శశిధర్, శివ తదితర ప్రముఖ ఆర్య వైశ్య నాయకులు పాల్గొని హరి ప్రసాద్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరి ప్రసాద్ సేవలు పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, వాకింగ్ అలవాటును ప్రోత్సహించడానికి దోహదపడతాయని ఆర్య వైశ్య సంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**గంగాధర, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈడుగు అంజయ్య కుమారుని వివాహం గంగాధరలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరుగగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.అయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఆజ్జూ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కన్నం సాగర్, ప్రభాకర్ లు ఉన్నారు.



# సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల దుస్థితిపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం

● స్వీపర్లు, శానిటేషన్ సిబ్బంది తొలగింపు పట్ల ఎక్స్‌లో తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత




**హైదరాబాద్,మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెల బీఆర్ఎస్ ప్రభుత్వం రూ 40 వేలు కేటాయింపు.ఆ నిధులతో ఒక్కో పాఠశాలలో నలుగురి నుండి ఎనిమిది మంది తాత్కాలిక ఉద్యోగులు టాయిలెట్లు, తరగతి గదులు శుభ్రం చేసేవారు.గత సంవత్సరం ఆగస్టు నెల నుండి ఈ పద్ధతి కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించింది.దాంతో పిల్లలే టాయిలెట్లు, గదులు మాత్రమే కాకుండా పాఠశాల హాస్టల్ ఆవరణలోని పనులు అన్ని కూడా విద్యార్థులే రెగ్యులర్ గా చేసుకోవాలని చెప్పారు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు గురుకుల పాఠశాల లోని వాచ్ మెన్ వాటర్ ట్యాంక్ క్లీన్ చేస్తూ ప్రమాదవశాత్తు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.రాష్ట్రంలోని 240 గురుకుల విద్యా సంస్థలలో అసిస్టెంట్ కేర్ టేకర్ లను తొలగించి వారు చేసే వార్డెన్ పనులను పిల్లలతో చేయించాలని చెప్తున్నారు.ఇప్పటివరకు వార్డెన్లే అన్ని రకాల నిర్వహణలు చూసుకున్నా పిల్లలు కమిటీగా ఏర్పడి క్వాలిటీ చెక్ చేసుకునేవారుకానీ ఇకపై పిల్లలే వంటశాల నిర్వహణ మరియు మెస్ పనులు కూడా చేయవలసి వస్తుంది. డిగ్నిటీ ఆఫ్ లేబర్ నేర్పడం వేరు, విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేరుఅసలు మొత్తంగా శానిటేషన్ వర్కర్స్ ను తొలగించి ఆ పనులు పిల్లలతో రెగ్యులర్ గా చేయించడం నేరం.సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో చదివే పిల్లలు ఏమైనా పోష్ బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చారా? వెళ్లి కూర్చోగానే టేబుల్ పైకి ఫుడ్ రాదు అనడం.. ఎందుకు ఇలాంటి పనులు చేయరు చేయాల్సిందే అని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గం.ఈ వివక్షల నుండి తప్పించడానికే కదా ఈ పిల్లలకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేయించి చదివించేది.ఇది డిగ్నిటీ ఆఫ్ లేబర్ నేర్పడం కాదు. ముమ్మాటికి కుల వివక్ష మరియు శ్రమ దోపిడీ మాత్రమే.గతంలో లాగానే పిల్లలు క్వాలిటీ మాత్రమే తనిఖీ చేసుకునే ఏర్పాటు ఉండాలి.అంతే కానీ పిల్లలతో పూర్తిస్థాయి వార్డెన్ మరియు శానిటేషన్ వర్కర్స్ చేయించే పని చేయించడం సరికాదు రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకులాలలో కలిపి 1200 మంది ఉద్యోగులను తొలగించడం అన్యాయంఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పడం మరోవైపు అత్యవసరమైన చోట వారిని తొలగించి ఆ పని భారం విద్యార్థుల మీద ఉంచడం తప్పు. పోష్ పిల్లలు కాకపోయినా అందరూ పిల్లలు సమాజం దృష్టిలో ప్రభుత్వం దృష్టిలో సమానమే అన్న సంకేతాలను పంపాల్సిన గురుకుల పాఠశాలలు వివక్ష కేంద్రాలుగా మారకూడదు.ఎస్సీ వర్గాల పిల్లలు ప్రధానంగా చదివే గురుకుల పాఠశాలలో ఈ నిర్ణయం మానవతావాదులు ముక్తకంఠంతో ఖండించవలసింది.కాంగ్రెస్ ప్రభుత్వ పేదల వ్యతిరేక ఆలోచన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.తక్షణమే ఆ అధికారిని తప్పించాలి, నెలకు మెయింటెనెన్సు డబ్బులు పాఠశాలలకు ఇవ్వాలి. పిల్లలతో పనిచేయించటం ఆపివేయాలి.

# రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాలను తీర్చిదిద్దుతాం.

● 16 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో నూతన భవనం, మౌలిక వసతులు. ● కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు. ● కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్య. ● పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోనే రుద్రారం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉన్నత పాఠశాలలను 17 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,MYKలాటిక్రేట్ సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణ ప్లాన్, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుద్రారం గ్రామ పరిధి నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,. అంగన్వాడి పాఠశాల భవనాలను ఆధునిక సాంకేతికతతో నిర్మించబోతున్నట్లు తెలిపారు.MYK లాటిక్రేట్ పరిశ్రమ సహకారంతో 16 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రముఖ ఆర్కిటెక్చర్ సంస్థ కృతిక ద్వారా ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మూడు ఎకరాల 34 గంటల స్థలంలో 43,378 చదరపు అడుగుల విస్తీర్ణంతో 15 తరగతి గదులు, మండల పరిషత్ పాఠశాలను ఒక ఎకరా 23 గుంటల స్థలంలో 26,586 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10 తరగతి గదులు నిర్మించబోతున్నట్లు తెలిపారు. వీటితోపాటు ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ కోర్టులను నిర్మించబోతున్నట్లు తెలిపారు.గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేలా పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎందుకు గ్రామంలోని తల్లిదండ్రులు పాఠశాల బృందానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. త్వరితగతిన పాఠశాల నిర్మాణం పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండు, మాజీ ఎంపీటీసీలు రాజు, హరి ప్రసాద్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, MYK లాటిక్రేట్ సంస్థ ప్రతినిధి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులో ఆపదమిత్ర వాలంటీర్లు బాధ్యతతో సేవలు అందించాలి

● మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

● హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో బాధ్యతతో తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా మడికొండ శివారులోని దుర్గభాయి మహిళా శిశు వికాస కేంద్రం ప్రాంగణంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఏదైనా విపత్తులు, ఆపద సమయంలో ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండా కాపాడేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య, మత్స్య, అగ్నిమాపక శాఖలను భాగస్వామ్యం చేస్తూ ఆ శాఖ ల అధికారులు సీపీఆర్ చేయడం, అగ్ని ప్రమాదాల నుండి కాపాడడం, వరదలు సంభవించినప్పుడు ఎలా రెస్క్యూ చేస్తారనే వివరాలను తెలియజేస్తారని అన్నారు. వాలంటీర్లు తమ చుట్టుపక్కల సంభవించే విపత్తులు, అగ్ని ప్రమాదాల సమాచారం అధికారులకు అందజేయాలన్నారు. తమ చుట్టుపక్కల సంభవించే విపత్తుల భారీ నుండి కాపాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తులు, ఇతర ఆపద సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా కాపాడేందుకు ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపద మిత్ర వాలంటీర్లకు 12రోజుల పాటు ప్రకృతి విపత్తు, ఆపద సమయాలలో ఏవిధంగా కాపాడవచ్చనే వివరాలను శిక్షణ కార్యక్రమం లో తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, మెప్మా కోర్డినేటర్ రజిత రాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ జయశ్రీ, తదితరులతో పాటు ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్సై భార్గవ్‌పై చర్యలకు జాతీయ ఎస్సీ కమిషన్ నోటీసులు



**హుజురాబాద్,మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**దళిత యువకుడు బత్తుల మహేందర్‌పై డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో ఎస్సై భార్గవ్ చేసిన దాడిని జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. మహేందర్‌కు రెండు చెవుల కర్ణభేరీలు పగిలిపోయేలా కొట్టాడని, ఈ ఘటనపై ఇప్పటికే రాష్ట్ర, జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు టిపిసిసి ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ తెలిపారు. బుధవారం రోజున హుజురాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంపత్ మాట్లాడుతూ, ఎస్సై భార్గవ్‌ను కాపాడేందుకు కొందరు పోలీసులు తప్పుడు నివేదికలు ఇచ్చారని ఆరోపించారు. మహేందర్‌పై జరిగిన దాడిని దళిత సమాజంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని, ప్రజలను రక్షించాల్సిన పోలీసులే ఇలా దాడులు చేస్తే ప్రజలకు పోలీసులపై నమ్మకం పోతుందని ఆయన హెచ్చరించారు.ఎస్సై భార్గవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, దీనిపై ఏం చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని జాతీయ ఎస్సీ కమిషన్ తెలంగాణ అడిషనల్ డీజీపీ లా , ఆర్డర్, కరీంనగర్ సీపీలను కోరింది. ఈ సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చెల్లూరి రాహుల్ పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో 12 ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల మూసివేత

- **సరిపడా విద్యార్థుల్లేరనే సాకుతో సర్కారు నిర్ణయం.**
- **సిఒఈ అలుగునూర్ కళాశాలను యధాతథంగా కొనసాగించాలి.**
- **ఆ విద్యార్థులు వేరే కళాశాలల్లోకి బదలాయింపు.**
- **వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు**
- **ఆందోళనలో విద్యార్థులు, తల్లి తండ్రులు.**

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ (టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) ఆధ్వర్యంలోని 12 జూనియర్ కాలేజీలు మూతపడుతున్నాయి. సరిపోయినంత మంది విద్యార్థులు చేరడం లేదనే సాకుతో వాటిని ఎత్తేయాలని టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి నిర్ణయించింది. అక్కడ చదువుతున్న విద్యార్థులను దగ్గరలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కాలేజీల్లోకి మార్చాలని నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ప్రకటించింది. దీంతో అక్కడ చదువుతున్న విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. ఆ 12 ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందాలనే ఆశతో ఉన్న విద్యార్థులకు నిరాశే ఎదురు కానుంది. ఈ నిర్ణయం వల్ల దళిత విద్యార్థులు తీవ్రంగా నష్టపోనున్నారు. ఒక్కో జూనియర్ కాలేజీలో రెండు కోర్సుల చొప్పున ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 120 సీట్లు, ద్వితీయ సంవత్సరంలో 120 సీట్లు కలిపి 240 సీట్లుంటాయి. ఈ లెక్కన 12 ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో 2,880 సీట్లు రద్దవుతాయి. అంటే పేద విద్యార్థులు ముఖ్యంగా దళిత విద్యార్థులు గురుకుల విద్యను కోల్పోతారు. టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని విద్యార్థి, తల్లి తండ్రుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**మసకబారుతున్న గురుకులాల ప్రతిష్ట**

రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు దీటుగా గురుకుల విద్యాసంస్థలు నడుస్తున్నాయి. పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టిస్తున్నాయి. గురుకులాల్లో చదివే విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి సత్తా చాటుతున్నారు. పది, ఇంటర్ ఫలితాలతోపాటు జేఈఈ, నీట్, ఎప్‌సెట్ వంటి ప్రవేశ పరీక్షల్లోనూ మంచి ర్యాంకులను సాధిస్తున్నారు. పదేండ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గురుకులాలను అభివృద్ధి చేసేందుకే ప్రాధాన్యత ఇచ్చింది. కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యను అందించడంలో భాగంగా 293 ఉన్న గురుకులాలను 1023కి పెంచింది. ఇందులో ఎస్సీ గురుకులాలు 268 ఉన్నాయి. ఇందులో 1.50 లక్షల మంది చదువుతున్నారు. 238 ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీలున్నాయి. వాటిలో 31,564 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఎస్సీ గురుకులాల్లో ఎంపీపీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఎస్సీ గురుకుల విద్యాసంస్థల్లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ (సీవోఈ)లకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రత్యేక ప్రవేశపరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు. వాటిలో జేఈఈ, నీట్, ఎమ్ సెట్ లాంటి పోటీ పోటీ పరీక్షల కోసం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. సాధారణ ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో పదో తరగతి గ్రేడ్ పాయింట్ యావరేజ్ (జీపీఏ) ఆధారంగా విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు. ఇంత ప్రతిష్ట ఉన్న ఎస్సీ గురుకుల విద్యాసంస్థల్లోని మొత్తం సీట్లలో ఇప్పుడు విద్యార్థులు చేరడం లేదు. గురుకులాల్లోనూ సీట్లు మిగిలే దుస్థితికి చేరుకున్నాయి అని డొంక తిరుగుడు కారణం చేత తీసివేస్తున్నాము అని చెపుతున్నా కార్యదర్శి అలుగు వర్షిణి. దీంతో వాటి ప్రతిష్ట మసకబారుతున్నది.

**సమీకృత గురుకులాల పేరుతో ఆర్భాటం**

ఇంకోవైపు గురుకులాల సంఖ్యను 293 నుంచి 1023కు గత ప్రభుత్వం పెంచినా వాటిలో 662 గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మౌలిక వసతుల సమస్య, ఇతర కారణాలతో విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపడం లేదు. సొంత భవనాలను నిర్మించి వసతులను మెరుగుపర్చాల్సిన ప్రభుత్వం ఆ కాలేజీలను మూసివేయాలని నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మరోవైపు అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున సమీకృత గురుకులాలను నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. 105 సమీకృత గురుకులాలను మంజూరు చేసింది. వాటిలో 58 సమీకృత గురుకులాల నిర్మాణం కోసం రూ.662 కోట్లు విడుదల చేసింది. రెండేండ్లలో వాటిని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఒకవైపు సమీకృత గురుకులాల పేరుతో ఆర్భాటం చేస్తూనే ఇంకోవైపు గతంలో ఉన్న 12 ఎస్సీ గురుకులాలను మూసివేయాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేట్ కాలేజీల్లో రూ.లక్షల ఫీజులతో విద్యావ్యాపారం చేస్తున్నాయి. గురుకులాల వల్లే కార్పొరేట్ కాలేజీల వల్ల తల్లిదండ్రులకు కొంత ఉపశమనం ఉన్నది. ఇప్పుడు 12 గురుకుల జూనియర్ కాలేజీలను మూసివేయడం కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాపారం పెంచడానికే ఉపయోగపడుతుందని విద్యావేత్తలు విమర్శిస్తున్నారు. సెంట్రల్ టెలికం బోర్డ్ మెంబర్,సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి బైండ్ల కుమార్ ప్రజా ప్రభుత్వం లో 12 ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల మూసివేత సి ఒ ఈ అలుగునూర్ కళాశాలపై కత్తి దూస్తున్న కార్యదర్శి అలుగు వర్షిణి. సి ఒ ఈ అలుగునూర్ కళాశాలను యధాతథంగా కొనసాగించాలి.



ఈ సందర్భంగా బైండ్ల కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టుపక్కల సుమారు 200 నుండి 250 ఎంసెట్ ,నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్న నారాయణ, శ్రీ చైతన్య కళాశాలలో సంవత్సరానికి ఒకరు లేదా ఇద్దరు విద్యార్థులకు సీట్లు వస్తాయి కావచ్చు కానీ సి ఒ ఈ అలుగునూర్, సి ఒ ఈ గౌలిదొడ్డిలలో సుమారు వంద నుండి నూట ఇరవై మంది విద్యార్థులు అజీమ్ ప్రేమజీ యూనివర్సిటీ, అశోక యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీ లలో సీట్లు సాధించడం, ఎంతో మంది విద్యార్థులు వివిధ కళాశాలలో,డాక్టర్లు, ఇంజనీర్లు అవుతుంటే మీకు కంటగింపుగా ఉందా అని గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణిని హెచ్చరించారు.అలుగునూర్ సి ఒ ఈ ని తరలించే ప్రయత్నం మానుకోకపోతే బిజెపి పార్టీ తరుపున ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు.సాంఘిక సంక్షేమ గురుకులాల్లో కళాశాల ఎత్తివేత నిర్ణయం ఉపసంహరించుకొవాలి. .రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 12 ఎస్సీ గురుకుల కళాశాలలు ఎత్తివేత.. రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది పేద విద్యార్థులకు తీవ్ర నష్టం..ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో దళిత పేద విద్యార్థులకు తీవ్రని నష్టం.సంగారెడ్డి జిల్లాలో రాయికోడ్ గురుకుల కళాశాల ఎత్తివేత, కొండాపూర్ లో బైపిసి, హత్నూర లో ఫార్మా టెక్నాలజీ,బైపిసి, జహీరాబాద్ లో ఎమ్మెల్టి , సింగూర్ లొ వోకేషన్ కోర్సుల ఎత్తివేత.ఈ కళాశాలల ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున బిజెపి పార్టీ తరుపున ఉద్యమం చేస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

---

# చివరి వరకు అవినీతి మచ్చలేని నాయకునిగా సేవలందించిన జువ్వాడి...

- **తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఎంతో కృషి. -సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**
- **నేటితరం రాజకీయాలకు దిక్సూచి జువ్వాడి చొక్కారావు.**
- **కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి.**

**కరీంనగర్,మే28(పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని వన్ టౌన్ చౌరస్తా వద్ద గల చొక్కా రావు విగ్రహం వద్ద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాసి రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరై జువ్వాడి చొక్కా రావు చిత్రపటానికి పూలమాలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో చొక్కా రావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు కాంగ్రెస్ నాయకులు కర్ర రాజశేఖర్, ముల్కల ప్రవీణ్ తో పాటు పలువురు నాయకులు హాజరై చొక్కా రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ.. నీతికి, నిజాయితీకి నిలువుటద్దంలా, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతోపాటు తెలంగాణ



ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మూడుసార్లు ఎంపీగా, నాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో పలు కీలక మంత్రి పదవులు చేపట్టి అటు ప్రజలకు ఇటు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన జువ్వాడి చొక్కా రావు గారు వారి జీవితంలో అవినీతి మచ్చ లేకుండా సుపరిపాలన చేసి రాజకీయాలకు వన్నెతెచ్చిన గొప్ప నాయకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారు.. వారు చూపిన బాటలో నడవడం, వారి ఆశయాల సాధన కోసం, వారు కన్న కలలను సాకారం చేయడం కోసం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులమైన మేమంతా అంకితభావంతో పనిచేస్తామని, చివరి వరకు విలువలతో కూడిన రాజకీయం చేసిన ఆ మహనీయున్ని కరీంనగర్ ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు సుంకరి గణపతి, వంగల విద్యాసాగర్, ఎలగందుల మల్లేశం,నెల్లి నరేష్, నాగుల సతీష్, వెన్నం రజిత రెడ్డి, గంగుల దిలీప్, మాదాసు శ్రీనివాస్, కుర్ర పోచయ్య, పడిశెట్టి భూమయ్య, మహేష్, శ్రీరాముల రమేష్, తోట అంజయ్య, పర్వత మల్లేశం, రాచర్ల పద్మ, అనరసు కుమార్, మూల జైపాల్, చింతల కిషన్, కన్నం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.


---

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంగారెడ్డి జిల్లా డిఆర్‌డిఎ అధికారులు

- **ఉపాధి కోల్పోయిన దివ్యాంగులు**
- **దివ్యాంగులను బకాయిల కోసం మోకాళ్ళరిగేలా తిప్పుకుంటున్న డి ఆర్ డి ఎ సిబ్బంది**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా డి ఆర్ డి ఎ అధికారులు వహిస్తున్న నిర్లక్ష్యం కారణంగా దివ్యాంగులు ఉపాధి కోల్పోయి ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని,గతంలో కుట్టిన బట్టలకు బిల్లులు చెల్లించడం లేదని దివ్యాంగులు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు జుబేదా మాట్లాడుతూ సంగారెడ్డి లోని దివ్యాన్ సోలార్ సొసైటీ,గార్మెంట్ సంస్థ ద్వారా దాదాపు 300 మంది మహిళ దివ్యాంగులు, వెనుకబడిన తరగతుల, దళిత, గిరిజన విద్యార్థిని విద్యార్థులకు జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టళ్ల విద్యార్థిని విద్యార్థిలకు దుస్తులు కుట్టి ఉపాధి పొందే వారని, ప్రభుత్వం ద్వారా వివిధ పాఠశాలలకు దుస్తులు కుట్టిన బకాయిలు, ఎస్సీ విద్యార్థులకు సంబంధించిన బకాయిలు దాదాపు పదహారు లక్షలు, బీసీ విద్యార్థులకు సంబంధించిన బకాయిలు మూడు లక్షలు, ప్రభుత్వం ద్వారా రావాల్సి ఉందని, ప్రభుత్వం సకాలంలో బకాయిలు చెల్లించని కారణంగా దాదాపు 300 మంది దివ్యాంగ మహిళలు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఈ విద్యా సంవత్సరంలో డి ఆర్ డి ఏ అధికారులు దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కుట్టాల్సిన దుస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని ఆవేదన వ్యక్తపరిచారు. దివ్యాంగులు ఉపాధి లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. పనులు చేసిన దివ్యాంగులకు చెల్లించాల్సిన బకాయిలు ఇప్పటికైనా చెల్లించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విద్యా సంవత్సరంలో దుస్తులు కుట్టే పని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం వల్ల దాదాపు 300 మంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇందుకు బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.





---

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**రామడుగు,మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని షా నగర్ లో లక్ష్మీ ఫంక్షన్ హాల్లో బుధవారం రోజున మండలంకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల 737లబ్ధిదారులకు పత్రం లు అధికారులతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి చిరకాల స్వప్నమైన సొంత ఇంటి నిర్మాణం కోసం గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో సహాయము అందించిన పాపాన పోలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల తో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా చొప్పదండి నియోజకవర్గంలో గూడు లేని పేదలకు ఇల్లు ఇచ్చే బాధ్యత మాదేనని అన్నారు. మండల ప్రత్యేక అధికారి తహసిల్దార్ ఎంపీడీవో ఎంపీవో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ సింగిల్ విండోలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల జిల్లా నాయకులుప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



---



# రాజీవ్ యువవికాస్ పథకం అమలుపై అన్ని జిల్లా కలెక్టర్లు, సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

**మహబూబాద్ జిల్లా, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,లతో కలిసి హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ,యువకుల ఆర్థిక అభివృద్ధి,ఉపాధి కల్పన సంక్షేమ కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం రాజీవ్ యువ వికాసం అని ఇప్పటికే ప్రభుత్వం సూచించిన ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వే చేసి వెరిఫికేషన్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, మొదటి విడుతలో 50 వేల నుండి 1 లక్ష రూపాయల వరకు, సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, అట్టి ప్రొసీడింగ్స్ కాపీలు జూన్ 2 నుండి 9 వరకు అందచేయుటకు యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు,రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నుండి ప్రారంభమై సెప్టెంబర్ వరకు ఐదు విడతల్లో సుమారు 6250, కోట్ల నిధుల తో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పన కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు, రాష్ట్రంలో నిరుద్యోగం రూపుమాపడానికి ప్రభుత్వ చిత్తశుద్ధితో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని అన్నారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు ఎం.నరసింహస్వామి, శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు...

**● ఇష్టానుసారంగా కాంగ్రెస్ నాయకులు**



**జమ్మికుంట,మే 28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరుగుతున్నాయని రోడ్డెక్కిన గ్రామస్తులు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఇష్టానుసారంగా తమ బంధువులకు వారికి అనుగుణంగా ఉన్నవారికి ఇంద్రమ్మ ఇళ్లను కేటాయించడం జరిగింది అని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదు అని గ్రామస్తులు గ్రామ కార్యదర్శిని నిలదీయగా, గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ ఇచ్చిన వారిని ఎంపిక చేయడం జరిగింది. మా చేతిలో ఏమీ లేదు అని తెలిపారు. గ్రామ కార్యదర్శి మాటలు విన్న గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించారు కార్యక్రమాల్లో దూడపాక సుశీల తాళ్లపల్లి నాగరాజు ఎండి షాన్ పాషా రేళ్ళ తిరుపతి అంబాల సమ్మక్క దేవునూరి విజయ అంబాల భారత సంద గళ్ళ మమత అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వల్లంపహాడ్ బ్రిడ్జి వద్ద గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బి (ఈఈ)కి కోలగని శ్రీనివాస్ వినతి...



**కరీంనగర్ జిల్లా,మే28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నుండి చొప్పదండి రోడ్లో వల్లం పహాడ్ బ్రిడ్జి వద్ద ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రోజున మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆర్ అండ్ బి ఈ ఈ కి వినతి పత్రం సమర్పించారు. నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో బిజీగా ఉండే ఈ రోడ్డులో భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో కొలగని శ్రీనివాస్ పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా రహదారి మారిందని, గుంతల పరిస్థితి తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రాంతంలో ప్రాణ నష్టం జరగడంతో పాటు, పలువురు గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. వల్లంపహాడ్ బ్రిడ్జి వద్ద ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకొని, ఆర్ అండ్ బి రోడ్ లో ఏర్పడ్డ గుంతలను తారుతో పూడ్చడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కో లగని శ్రీనివాస్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# తొర్రూరు బస్టాండ్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రచార బ్యానర్ ఏర్పాటు

**● ప్రయాణికులకు అవగాహన కల్పించిన వైద్యుడు కిరణ్ కుమార్**






**తొర్రూరు ప్రతినిధి,మే 28(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టీ జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ ఆవరణలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రయాణికుల అవగాహన కొరకు పెద్ద బ్యానర్ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యులు పి కిరణ్ కుమార్ హాజరయ్యారు. తొర్రూరు బస్ స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ వైద్యులకు సహకరించి తనదైన శైలిలో ప్రయాణికులకు యోగ పై అవగాహన కల్పించారు. యోగ వలన కలిగే ప్రాముఖ్యత గురించి యోగ వలన మన ఆరోగ్యం పరిరక్షించుకోవడం ఎలాగా అన్న విషయంపై వైద్యులు కిరణ్ కుమార్ చక్కగా వివరించడంతో ప్రయాణికులు ఎంతో శ్రద్ధగా ఆలకించారు. ఇలాంటి చక్కని కార్యక్రమాలు ఏర్పాటు చేసి నా వారందరికీ ప్రయాణికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తొర్రూర్ వైద్యశాలలోని ప్రాంగణంలో మొక్కలు నాటి హరితయోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ ఆచరించాలని వైద్యుడు కిరణ్ కుమార్ కోరారు. యోగ అనేది మానవాళికి ఒక వరం అని అన్నారు. యోగ వలన అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని దీని వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని గుర్తు చేశారు. యోగ విశేషాలను తెలిసిన వారందరికీ తెలియపరచి వారి ఆరోగ్యాన్ని ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎవరైనా సరే ప్రచారం చేయవచ్చని పేర్కొన్నారు.

# మంథని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల మాస్టర్ ప్లాన్



**మంథని:మే 28(పీసీడబ్ల్యూ న్యూస్):** మంథని మున్సిపల్ పరిధిలో గల 7వ వార్డులోని భగత్ నగర్ దుస్థితి. వర్షాకాలం రాకముందే కురిసిన ఈ చిన్న వర్షానికే అండర్ గ్రౌండ్ డ్రైనేజి లో వేసిన చిన్న సైజ్ పైపు లైన్లు జామ్ అయి వరద నీరు పోటు కమ్మి ఇండ్లలోకి నీరు వచ్చింది.డ్రైనేజి నిర్మాణం సమయంలోనే పైపుల సైజులు మార్చాలని,పెద్ద పైపులు వేయాలని మున్సిపల్ అధికారులకు ఎంత మొర పెట్టుకున్న రెండు మూడు వాడల వరద నీరు వచ్చే ప్రధాన డ్రైనేజి లైను పైపుల సైజులు పెంచాలని చెప్పిన పెడ చెవిన పెట్టి,అంతటా ఇదే పైపులు వేస్తున్నామని అంచనాలు మార్పు చేయడం కుదరదు.పైపుల సైజు పెంచేది లేదని తేల్చి చెప్పి పనులు ఆపితే పోలీస్ కేసులు పెడతామని హెచ్చరించారు. వారం రోజుల పాటు పనులు నిలిపి వేస్తే కొందరు నేతలు పనికట్టుకొని ఇక్కడ పని చేయకుండా మంజూరు లేని పనులను వేరే చోట కాంట్రాక్టర్ తో చేయించారు. మంథని సుందరీకరణ ధ్యేయంగా పనిచేస్తు కోట్లాది రూపాయలను మంజూరు చేపించిన ఐటీ,పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తగు చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు చేపటచేపట్టాలని వార్డు ప్రజలు కోరుతున్నారని ఇనుముల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు..

# గుర్తురులో మంచి కార్యకర్తను కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ



**● పంజాల సోమయ్య ఇకలేరు ● శోకసముద్రంలో కుటుంబ సభ్యులు ● మంచి మిత్రుని కోల్పోయిన పిసిడబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్**

**తొర్రూరు ప్రతినిధి, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచికి మారుపేరు, మృదుస్వభావి, అందరిలో కలిమిడిగా మెదిలే వ్యక్తి, గ్రామ పెద్దగా పేరు సంపాదించుకున్న విశాల హృదయం ఇక లేదు అనే వార్త విన్న ప్రతి ఒక్కరి హృదయాలలో విషాదం చోటుచేసుకుంది. నిన్నటి వరకు ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరించి బంధువులలోని ఒక వివాహానికి వెళ్లి వస్తానని తెలిపిన గుర్తురు గ్రామ వాస్తవ్యుడు పంజాల సోమయ్య వికత దీవిగా తిరిగిరాని లోకానికి వెళ్లాడని తెలిసిన గ్రామస్తులు ఆ విషయాన్ని తెలుసుకొని నమ్మలేని నిజంగా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, గ్రామస్తులు, ఇరుగుపొరుగువారు శోక సముద్రంలో మునిగిపోయారు. విధిరాత ఎప్పుడు ఎలా మారుతు ందో ఎవరికీ తెలియని పరిస్థితి. **గుర్తురు గ్రామ వాస్తవ్యుడు పిసిడబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ తిరునహరి మనోహర స్వామికి బాల్య స్నేహితుడు(క్లాస్మేట్).** మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అందరికీ అన్ని విధాల చేదోడు, వాదోడుగా సలహాలు ఇస్తూ పార్టీ నే నమ్ముకున్న వ్యక్తి. ఈమధ్య కాలంలోనే గుర్తుర్ గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై చెరువు మత్తడి, తూము( గేట్ వాల్వు )సమస్యలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మరమ్మత్తులు చేయించే విధంగా మాట్లాడేందుకు వెళ్లాలని గ్రామస్తులతో చర్చించారు. తను అనుకున్న సమస్య తీరకముందే అందరినీ వదిలి వెళ్లారు.అసలు విషయానికి వస్తే నాలుగు రోజుల క్రితం గుర్తురు నుండి హైదరాబాదు బయలుదేరి వివాహ కార్యక్రమానికి హాజర య్యారు. మంగళవారం రాత్రి కొంత అనారోగ్యానికి గురి కావడంతో బుధవారం ఉదయం ఆసుపత్రికి తీసుకువెళ్లే కుటుంబ సభ్యులు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం?. గుర్తురు ఆర్ఎంపి వైద్యుడు పంజాల శంకర్ పితృ వియోగం. నేడు అం త్యక్రియలు జరగనున్నాయని తెలిపిన బంధువులు.

# ప్రకృతి వైపరిత్యాల నుండి కలిగే విపత్తుల నుండి రక్షణ చర్యలపై శిక్షణ తరగతుల కార్యక్రమం ప్రారంభం




**పరకాల, మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** పురపాలక సంఘం పరకాల యందు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తు సంస్థ వారిచే "విపత్తుల నిర్వహణ" లో భాగంగా పట్టణంలోని 80 మంది వాలెంటర్లకు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎదురయే విపత్తులను ఎదుర్కోవడం గురించి అట్టి విపత్తుల తీవ్రతను తగ్గించుటకై వివిధ శాఖలకు చెందిన నిపుణులచే శిక్షణా తరగతుల కార్యక్రమం బుధవారం పరకాల ఆర్డీఓ డా. K. నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. విపత్తు సంస్థ ద్వార వాలంటర్లు శిక్షణ పొందడం గొప్ప అవకాశం, శిక్షణ పొందిన వాలంటర్లు, అనుకోకుండా ఎదురయ్యే ముప్పుల నుండి రక్షించుటకు వివిధ డిపార్టుమెంట్లు ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ, హెల్త్, ఇతర శాఖల నిపుణుల చేత భోదించబడు తుందని, ప్రతి వాలంటీర్ మంచి అవగాహన, టెక్నిక్ తో కూడిన వ్యక్తిగా మరల్చడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేష్ మాట్లాడుతూ.. వైపరిత్యాలు సహజంగా, మానవ కారక వైపరిత్యాలుగా ఉంటాయి కాబట్టి శిక్షణ పొందే ప్రతి వాలంటీర్ మంచి విషయ పరిజ్ఞానం కలిగిన వివిధ శాఖల నిపుణుల నుంది ప్రతి అంశంపై అవవాహణ కల్పించుకొని, విపత్తుల భారీ నుండి మాన వాళిని రక్షించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ భద్రయ్య, మెప్మా ADMC సతీష్, మెప్మా, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కెసిఆర్ క్రికెట్ కప్ విజేతలకు 50 వేల బహుమతి అందజేత

**● ముఖ్య అతిథిగా హాజరైన సౌత్ ఇండియా డిక్కీ ఉపాధ్యక్షులు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు మునిపల్లి మండలం పెద్ద గొపులారం గ్రామం లో కె సి ఆర్ క్రికెట్ టోర్నమెంట్ గత నెల రోజుల నుండి నిర్వహించగా దాదాపుగా 80 టీములు క్రికెట్ ఆడగా ఈరోజు బుదేరా వర్సెస్ పెద్ద గోపులారం ముగింపు ఫైనల్ మ్యాచ్ ఆడగా బుదేరా టీం మొదటి స్థానంలో గెలుపొందడం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్య అతిధులు గా విచ్చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సౌత్ ఇండియా డిక్కీ వైస్ ప్రెసిడెంట్ యూత్ ఐకాన్ రాహుల్ కిరణ్ మాట్లాడుతూ బుదేరా టీం కి శుభాకాంక్షలు తెలియజేశారు,ఓడిన వారెవరు బాధపడవద్దని ఆటలో గెలుపు ఓటమి అనేది సహజమని ఓడిన వారికి జీవితంలో ఎలా సక్సెస్ సాధించాలని ఇది గుణపాఠం నేర్పిస్తుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమానికి మొదటినుండి నేటి వరకు అన్ని విధాలుగా వెన్నుదన్నుండి నడిపించినటువంటి పెద్ద గోపులారం గ్రామ యువకులకు అలాగే బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ ను అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ యువకులను ప్రోత్సహిస్తూ ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల తాజా మాజీ ఎంపీపీ,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు డైరెక్టర్లు సోషల్ మీడియా వారియర్లు గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు,సేకరణ రవాణా పై జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన



**తొర్రూరు ప్రతినిధి,మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ధాన్యం కొనుగోలు సేకరణ రవాణాపై జిల్లా కలెక్టర్ బుధవారం మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం తండ, ధర్మారం,పెద్ద వంగర మండలం పోచంపల్లి, గంట్లకుంట, చిట్యాల, తొర్రూర్ మండలం మాటేడు గ్రామాలలో విస్తృత పర్యటన చేశారు.రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు.ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు,సేకరణ రవాణా పై కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు, రైతులు అధైర్యపడవదని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలని,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం ఆయన జిల్లాలోనీ మరిపెడ మండలం తండ ధర్మారం, పెద్ద వంగర మండలం పోచంపల్లి, గంట్లకుంట , చిట్యాల, తొర్రూరు మండలం మాటేడు గ్రామలలోనీ ధాన్యం కొనుగోలు, కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు,ఈ సందర్భంగా ఆయన జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయినందుకు అనుగుణంగా కేంద్రాల నిర్వహణ చేశామని, రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయుటకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు, అదనపు కలెక్టర్, తాను స్వయంగా తిరగడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని ఆయన సూచించారు,రానున్న ఒకటి రెండు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు,టార్పాలిన్స్ అందుబాటు లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు,సివిల్ సప్లై, సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర సంస్థల ఆధ్వర్యంలో నడిచే కొనుగోలు కేంద్రాలలో లక్ష్యానికి చెరువలో ఉన్నామని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని కోరారు, ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్నచోట సంబంధిత అధికారులతో ఆయన స్వయంగా మాట్లాడి వెంటనే ధాన్యాన్ని తరలించుటకు తగు ఆదేశాలు జారీ చేశారు, రైతులకు సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా వారి ఖాతాల్లో జమ అయ్యేవిధంగా సంబంధిత శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, చివరి దశలో ఉన్న ధాన్యం కొనుగోళ్లు, సేకరణ రవాణా తదితర అంశాలపై అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, కేంద్రాల నిర్వహకులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత మండలాల తహసీల్దారులు సంబంధిత శాఖ సిబ్బంది ఉన్నారు.

